# మిడ్‌నైట్ ఛాన్స్

ఎం. ఆర్. రాజీ

అతను విలాస పురుషుడు. కులాసాల రాయుడు. ఎర్రగా పండే తాంబూల సేవనం అంటే ఎంతిష్టమో... వెచ్చటి ఆవిర్లు చిందించే అమ్మాయి అందించే పడక సుఖమూ అంతిష్టం. అలాంటి అతను అమ్మాయిలను ట్రాప్ చేయడంలో ఆరితేరినవాడు. అలాంటి వాడికి ఎలాంటి అమ్మాయి తారస పడిందో... ఆ వైనం తెలుసుకోవాలంటే....?

* * *

సెలెన్ హెవెన్ క్లబ్ అది.

గేటు దగ్గర సెక్యూర్టీ గార్డ్ అటెన్షన్‌లో నిలబడి వున్నాడు. అతన్తో ఓ అమ్మాయి అరగంట నుంచి మంతనాలు సాగిస్తోంది. అతనేదో చెబుతున్నాడు. ఆ అమ్మాయి ఏదో బ్రతిమిలాడుకుంటోంది. పాతికేళ్ల ఆ అమ్మాయి అందంగా, ఆకర్షణీయంగా ఉంది. ఆమె వేసుకున్న చుడీదార్ ఆమె అందాన్ని ద్విగిణీకృతం చేస్తోంది. ఎక్కడ ఉండాల్సిన ఒంపులు అక్కడే వుండి, ఫైనల్ ఎట్రాక్షన్‌లా ఆమె వక్ష సంపదను స్పెషల్ కేర్ తీసుకొని తీర్చి దిద్దినట్టున్నాయి.

"చెబుతూంటే మీక్కాదా మేడమ్... చూస్తే చదువుకున్న వారిలా వున్నారు. ఈ క్లబ్‌లో మెంబర్లకు మాత్రమే అడ్మిషన్ లభిస్తుంది. పైగా స్విమ్మింగ్‌కూ ఫీజు కట్టాలి. మీరు కోచ్‌ని కలుస్తానన్నా కుదర్దు" గట్టిగానే చెప్పాడు సెక్యూర్టీ గార్డ్.

"అబ్బబ్బ అరగంట నుంచీ అదే క్యాసెట్టు వేస్తే... పోనీ ఓ టెన్ను నీ జేబులో వేసేదా?" అందా అమ్మాయి కూల్‌గా.

సెక్యూర్టీ గార్డ్ ఆ మాటలు ఎవరూ విన్లేదు కదా నన్న అనుమానంతో చుట్టూ చూసి, మెల్లిగా... "మీరంతగా అడుగుతుంటే నేనేం మాట్లాడగల్ను... యింకాసేపట్లో స్విమ్మింగ్ నేర్పించే కోచ్ వస్తాడు. అతడ్ని ట్రయ్ చేసి చూడండి.. స్విమ్మింగ్ నేర్చుకోవాలన్న కోరిక నెరవేరుతుంది. మనలో మాట. అతను కాస్త అదోటైప్... జాగ్రత్త మరి... " ఫినిషింగ్ టచ్ యిచ్చాడు.

## క్యాసీనో హై!

ఆ అమ్మాయి యిచ్చిన పది రూపాయల నోటు జేబులో కుక్కుకుంటూ.

అతనికి కనిపించకుండా నవ్వుకుందా అమ్మాయి.

ఆ అమ్మాయి పేరు హనీ...

బహుశ అది ఆమె పెట్‌నేమ్ అయి వుండొచ్చు.

* * *

సెక్యూర్టీ గార్డ్ చెప్పినట్టుగానే మరి కొద్ది సేపట్లో స్కూటర్ మీద వచ్చాడు స్విమ్మింగ్ నేర్పించే కోచ్ సింధూర్. సెక్యూర్టీ గార్డ్ సైగ చేయగానే, వెళ్లి స్కూటర్‌కు అడ్డుగా నిలబడింది.

"ఎవరు మీరు?" స్కూటర్‌కు అడ్డుగా నిలబడ్డ ఆమెను చూసి అడిగేడు సింధూర్.

నన్నందరూ 'హనీ' అంటారు. హస్కీగా చెప్పిందామె.

"ఐసీ. యింతకీ నాతో ఏంటి పని?"

"నాకు స్విమ్మింగ్ అంటే యిష్టం. బ్యాడ్‌లక్ స్విమ్మింగ్ రాదు నాకు. నేర్చుకుందామంటే మనీ ప్రాబ్లం... మధ్యతరగతి అమ్మాయిని కదా... కానీ ఎప్పట్నుంచో కోరిక... మా ఫ్రెండ్ ఈ క్లబ్బులో మెంబర్... తన్నడిగితే వాళ్లా యన్ని అడగాలంది. నేను వెళ్ళి అడగలేను. అసలు మాది సాంప్రదాయకమైన కుటుంబం. పైగా పెళ్లి కాని ఆడపిల్లని... " చాలా పొలయిట్‌గా చెప్పింది.

ఓసారి ఆ అమ్మాయి వైపు పరిశీలనగా చూశాడు సింధూర్. తీర్చి దిద్దినట్టున్న ముక్కు, ఎర్రటి పెదాలు, శంఖం లాంటి మెడ... యుద్ధానికి సిద్ధం అన్నట్టున్న వక్ష సంపద... అతను టెంప్టయ్యాడు. కానీ తన టెంప్టేషన్ బయట పెట్టలేదు. సెక్యూర్టీగార్డు వైపు చూశాడు. అతడు తమవైపు చూడట్లేదు. అంటే ఎంతో కొంత నొక్కాడన్నమాట.

"మీకు అభ్యంతరం లేకపోతే స్కూటర్ ఎక్కండి... ఎందుకంటే మీరొక్కరే వెళ్తే వెళ్లనివ్వరు..." అన్నాడు.

"అలాగే" తలవంచుకునే స్కూటర్ వెనక సీట్లో కూచుంది. లోపలికి పోనిచ్చాడు స్కూటర్‌ని.

* * *

"స్విమ్మింగ్ అంటే అంతిష్టమా?" అడిగాడు ఆమె వైపు పరిశీలనగా చూస్తూ సింధూర్.


"చాలా యిష్టం... ఎంతిష్టమంటే... మగాళ్లు కనిపిస్తేనే తలదించుకునే నేను, మగ కోచ్‌తో అయినా సరే స్విమ్మింగ్ నేర్చుకుందామనుకునేంత... "

"మామూలుగా అయితే స్విమ్మింగ్ నేర్పించడానికి మంత్లీ ఇంతవి ఛార్జ్ చేస్తారు. నా పర్సనల్ రిస్క్‌తో నేర్పిస్తా... నాలుగు గంటలకు స్టార్ట్ అవుతుంది. యిప్పుడు మూడయింది. స్విమ్మింగ్ నేర్చుకునే వాళ్లు రాకముందే, మీకు నేర్పిస్తా... అన్నట్టు మీ కసలు ఏమైనా టచ్ వుందా?"

లేదన్నట్టు తల అడ్డంగా వూపింది.

క్లబ్‌కు వెనకవైపు స్విమ్మింగ్ పూల్ ఉంది. నాలుగు గంటలకే అందరూ వచ్చేది. స్విమ్మింగ్






పూల్‌కు అనుకునే డ్రెస్ ఛేంజ్ చేసుకోవడానికి రూమ్ ఉంది.

సింధూర్ వంట్లోని రక్తం వేడెక్కసాగింది.

ఇక్కడ సింధూర్ గురించి కొంత చెప్పకో వాలి. అమ్మాయిల వీక్నెస్ అతనిలో ఎక్కువ. స్విమ్మింగ్ నేర్పించే మిషతో ఎందర్నో ట్రాప్‌లోకి లాగిన హిస్టరీ అతనిది. ఒక్కొక్కర్ని ఒక్కోలా ట్రాప్ చేయగల్డు.

అతను స్విమ్మింగ్ పూల్ అనుకుని ఉన్న గదిలోకి వెళ్ళి లాకర్ ఓపెన్ చేసి స్విమ్మింగ్ డ్రెస్ తీశాడు. (ఆమె సైజులకి తగ్గది)

"ఈరోజుకి ఈ డ్రెస్ వేసుకోండి. రేపు స్విమ్ సూట్ కొనుక్కోండి. ఈ చుడీదార్‌తో స్విమ్ చేయకూడదు" అన్నాడు.

ఆమె డ్రెస్ అందుకుని "థాంక్స్! ఇప్పటికి ఇది ఇచ్చినందుకు. రేపే కొత్తది కొనుక్కుంటాను" అంది.

ఒ.కె... ఈ రూమ్‌లో ఛేంజ్ చేసుకోండి" అంటూ అతను బయటికి వెళ్లిపోయాడు.

* * *

అతను మరో రూమ్‌లోకి వెళ్లి డ్రెస్ ఛేంజ్ చేసుకుని స్విమ్మింగ్ పూల్‌లో దిగాడు.

అతను పూల్‌లో ఆ చివరి నుండి ఈ చివర వరకూ స్విమ్ చేయసాగాడు. చేస్తూనే ఆలోచి స్తున్నాడు. 'హనీ'ని ఎలా ట్రాప్ చెయ్యాలా అని. అతని మెదడు చురుగ్గా ఆలోచిస్తుంది. ఈ అవకాశం జార విడుచుకోకూడదు. చుట్టూ ఎవరూ లేరు. ఇంకా టైమ్ కాకపోవడంతో మిగతా కో- కోచ్‌లు కూడా ఎవరూ రాలేదు. పని సులభంగా అయ్యే మార్గం కోసం అతను ఆలోచిస్తున్నాడు.

చటుక్కున ఓ ఆలోచన వచ్చింది. ఫాలోఅప్ చేద్దామనుకున్నాడు.

హనీ కోసం ఎదురు చూస్తున్నాడు.

డ్రెస్ చేంజ్ చేసుకున్న హనీ వస్తోంది.

స్విమ్ సూట్‌లో వస్తున్న హనీ సింధూర్ కళ్లకి ఓ మెరుపులా అనిపించింది.

ఎంతందం?

నగ్మా, రమ్యకృష్ణ తర్వాత ఈమె పేరే చెప్పొచ్చు... అనుకున్నాడు.

సింధూర్ స్విమ్ చేస్తూ స్టెప్స్ దగ్గరకి వచ్చాడు.

"హనీ! స్విమింగ్ మాటెలా ఉన్నా, ఈ డ్రెస్‌లో మీరు చాలా అందంగా ఉన్నారు తెలుసా?" అన్నాడు.

"థాంక్యూ..." అంది నవ్వుతూ.

"మీకు 'హనీ' అని ఏమాలోచించి మీ పేరెంట్స్ మీకాపేరు పెట్టారో గానీ తేనెలోని తియ్యదనం, చిక్కదనం అంతా మీ బాడీ ఫిగర్‌లోనే ఉన్నట్టుంది... ఓ... కె... కమాన్! ధైర్యంగా దూకేయండి! అన్నాడు.

"హమ్మో! భయం వేస్తోంది... " అంది నీళ్లని చూస్తూ.

"అలా అంటే స్విమ్మింగ్ ఎలా వస్తుంది... బి... బ్రేవ్... కొత్తలో అలాగే ఉంటుంది. కనుక ... దూకండి..."

"దూకిస్తే దూకుతా!" అంది కళ్లలో భయాన్ని నింపుకుని.

"మరి నెట్టేసేదా?" అన్నాడు కన్ను గీటుతూ.

"బాబోయ్... నాకు చెప్పి నెట్టేస్తే భయం వేయదూ..."

రోగి కోరుకుంది, వైద్యుడు చెప్పిందీ ఒక్కటే అయింది.

ఆమెను మెల్లగా మాటల్లో పెట్టి కొంచెం సేపు తర్వాత నీళ్లలోకి నెట్టాడు సడన్‌గా.

పరధ్యానంగా ఉన్న హనీ నీళ్లలో పడిపో యింది.

దబ్ మన్న శబ్దం.

ఆమె వూపిరి తీసుకోవడం మరచిపోయింది.

భయానికి కళ్లు మూసుకుంది. చుట్టూ చీకటి, అంతా భయం. ఆమెకు తెలియకుం డానే నీళ్లు మింగేస్తోంది.

అప్పుడు సింధూర్ దగ్గరకి లాక్కున్నాడు.

మరో మూడు నిముషాల్లో ఆమెను ఎత్తుకుని పైకి తీసుకువచ్చాడు.

డ్రెస్ ఛేంజ్ చేసుకుని గదిలోకి అలాగే ఎత్తుకెళ్లాడు.

నేలమీద పడుకోబెట్టాడు.

ఆమె అందం అతణ్ణి టెమ్టింగ్ చేస్తోంది.



## గోవిందా పుత్రోత్సాహం

ఓ ప్రఖ్యాత సబ్బుల కంపెనీకి వ్యాపార ప్రకటన కోసం చేసే యాడ్ ఫిలింనకు శేఖర్ కపూర్ దర్శకత్వం చేస్తున్నాడు. దాని కోసం గోవిందానీ, అతని కొడుకు యశ్‌నీ తీసు కున్నాడు. తీరా షూటింగ్ మొదలు పెట్టాక ఒక్కో షాట్‌కీ గోవిందా అయితే రెండుమూడు టేకులు తింటూంటే కొడుకు మాత్రం మొదటి టేకులోనే షాట్ ఓకే చేసేశాడట. ఇక గోవిందా ఆనందం అంతా ఇంతా కాదు.

అతని చేతులు వణుకుతున్నాయి. పెదవులు అదురుతున్నాయి. శరీరం తీయని బాధతో మూలిగింది.

అతనిక ఆలస్యం చేయదలచుకోలేదు.

మృదువుగా ఉన్న ఆమె పొట్టపై అతని చేతులు పడ్డాయి. నోట్లో నుండి నీళ్లు బయటికి వచ్చాయి.

అటు, ఇటు చూసి తలుపు లాక్ చేసి వచ్చాడు.

అయిదంటే, అయిదే నిముషాల్లో ఆమె మంచి ఆమె బట్టలను బహిష్కరించాడు.

ఆమె అనచ్ఛాదితమైన శరీరం వంక రెప్ప వేయకుండా చూస్తుండిపోయాడు.

ఆ తర్వాత ఏమవుతుందనేది అతను ఆలోచించలేదు. ఇప్పుడు తనేం చేయాలో క్షణాల్లో నిర్ణయించుకున్నాడు.

అది అతనికి కొత్త కాదు.

ఆమెను ఆక్రమించుకునే ప్ర..య..త్నం..లో.. వు...డి.... పో...యా..డు.

ఆమె అనచ్ఛాదిత శరీర వీణను శృతిచేస్తూ, తనే మెలికలు తిరుగుతూ... ఉద్వేగంతో కదిలిపోతూ... అలాగే ఆమె మీద వాలిపోయాడు.

* * *

హనీ వెక్కి వెక్కి ఏడుస్తోంది. మోకాళ్ల మధ్య తల పెట్టుకుని ఏడుస్తోంది.

సింధూర్ లోని నటుడు వెంటనే బయటకు వచ్చాడు. తను వేసుకున్న చెప్పును చేతిలోకి తీసుకున్నాడు. తన చెంపను తనే, తన చెప్పుతో కొట్టుకున్నాడు.

"నేను... నేను... దుర్మార్గుడ్ని... నీచుడ్ని... ఓ అమ్మాయి జీవితాన్ని బుగ్గిపాలు చేసిన త్రాష్టుడ్ని... నా పాపానికి నిష్కృతి లేదు..."

అతను కొట్టుకుంటూనే వున్నాడు. హనీ వచ్చి అతడ్ని వారించింది.

"మీరు... మీరు... నన్ను క్షమిస్తున్నారా? వద్దు క్షమించవద్దు. నేను చేసింది పెద్ద తప్పు.. ఛ... స్విమ్మింగ్ నేర్చుకుందామని వచ్చిన ఓ పరువు గల ఆడపిల్లని... ఏదో ఆపుకోలేని తమకంతో ఛ... ఛ... మీకేవిధంగానూ న్యాయం చేయలేని స్టుపిడ్ని... నాకు పెళ్లి అయ్యుండకపోతే, నాకు ముగ్గురు పిల్లలు వుండి వుండకపోతే, నేను కేవలం రెండు వేల జీతగాడ్ని అయ్యుండకపోతే, ఈపాటికి నా పాపానికి ప్రాయశ్చిత్తంగా మిమ్మల్ని పెళ్లి చేసుకొని వుండేవాడ్ని... కానీ... యిప్పుడు... వదలండి.... నన్ను వదిలేయండి... ఆ స్విమ్మింగ్ పూల్‌లోనే పడిచస్తాను..."




అతను లేచి పరుగెత్తబోయాడు.

"ప్లీజ్... మీరలా అనకండి... నా జీవితం ఎలానూ నాశనమైంది, మీ జీవితాన్ని ఎందుకు బలవంతంగా చావిస్తారు... రేపు... నాకు జరగరానిది జరిగితే, కనీసం... ఆ పాపాన్ని అబార్షన్ పేరుతో కడిగేసుకునే తాహతు కూడా లేనిదాన్ని..."

ఆమె ఏడుస్తోంది. వెక్కి వెక్కి.

అతను మెరుస్తున్న కళ్లతో చూశాడు.

'అంటే... అబార్షన్‌కి డబ్బు లిచ్చేస్తే...' అనుకున్నాడు.

వెంటనే తనకు ఆ రోజే వచ్చిన జీతం తాలూకు డబ్బుల్లో నుంచి ఓ వెయ్యి రూపాయలు ఆమె చేతిలో పెట్టాడు.

"ప్లీజ్... మీకు వెల కడుతున్నానని అనుకోవద్దు... మీకు జీవితంలో నా మొహం చూపించలేను" అంటూ అక్కడ్నుంచి లేచాడు.

ఆమె ఏడుస్తూనే లేచి బట్టలు సర్దుకుంటూ... "నేను... నేను... వెళ్తాను..." అంది.

"పదండి... ఆటో ఎక్కిస్తాను..."

ఆమె అతడ్ని అనుసరించింది.

* * *

నన్ను... నన్ను క్షమిస్తారు కదూ... మళ్లీ ఈ పాపాత్ముడికి మొహం చూపించకండి..." అన్నాడు డ్రమెటిగ్గా.

ఆమె మొహాన్ని విషాదంగా పెట్టి... "ఆటో... పోనీ... " అంది. ఆటో కదిలి వెళ్లిపోయింది.

* * *

ఆటో అటు వెళ్లగానే హుషారుగా ఈల వేసుకుంటూ క్లబ్‌లోకి నడిచాడు సింధూర్. ఓ అందమైన, అదీ పెళ్లి కాని ఆడపిల్ల... స్వీట్ ఎక్స్‌పీరియన్స్, సెక్స్ ఎక్స్‌పీరియన్స్... కేవలం వెయ్యి రూపాయల్తో... పాపం... కాస్త అమాయకత్వం పాలు ఎక్కువలా వుంది. యింకా నయం అరిచి గీ పెట్టలేదు. తన నటన ఆస్కార్ లెవల్లో సాగింది- అనుకుంటూ నవ్వుకున్నాడు.

* * *

ఆటోలో వున్న హనీ బ్యాగులో వున్న వెయ్యి రూపాయల వైపు మురిపెంగా చూసుకుంది. పూర్ ఫెలో... ఒక్క ఆ అనుభవానికే వెయ్యి రూపాయలిచ్చాడు. కాల్‌గర్ల్‌గా ఒక్కసారి మగాడ్ని తృప్తి పరిస్తే తనకు గిట్టేది మహా అయితే రెండొందలు.

ఆమెకు రెండ్రోజుల క్రితం జరిగిన సంఘటన గుర్తుకొచ్చింది. ఇదే వ్యక్తి తనతోపాటు వుండే మరో అమ్మాయిని రాత్రికి రమ్మన్నాడు. నాలుగు వందల కోసం గీరి గీరి బేరం చేశాడు. రాత్రంతా ఒళ్ళు హూనం చేశాడట.

కానీ, తనని...

కేవలం మధ్య తరగతి గెటప్ వేసుకొని, పెళ్లి కాలేదన్న ముసుగేసుకొని, చిన్న నాటకం ఆడినందుకు... పాపం జీవుడు టెంప్టయి, రసవత్తరమైన నాటకమాడి, తనని స్విమ్మింగ్ పూల్‌లోకి నెట్టి... తను స్పృహ తప్పిందని భ్రమపడి... తను తెలివితో వున్న విషయం గమనించక, తనని అనుభవించి భయంతో, వెయ్యి రూపాయలు చేతిలో పెట్టాడు..." అని నవ్వుకుంది.

* * *

ఇద్దరూ సమర్థవంతంగా నటించేరు.

ఆమె కాల్‌గర్ల్ అయితేనేం, మగాడి వీక్నెస్ తెలిసిన జాణ. కాల్‌గర్ల్ అనే స్టాంపును తుడుచేసుకుని, కన్నెపిల్ల అనే స్టాంపును వేసుకున్నందుకు ఆమెకు అదనంగా దొరికిన ప్రతిఫలం ఎనిమిది వందలు.

అతను ఆస్కార్ లెవల్లో నటిస్తే,

ఆమె అతనికి తీసిపోకుండా నటించింది.

అందంగా, ఇద్దరూ ఒకరినొకరు మోసం చేసుకున్నారు.

అతనికి తెలియని మరో విషయం...

ఆమె స్విమ్మింగ్‌లో ఎక్స్‌పర్ట్ అని...

వాహ్... క్యా సీన్ హై?